ముఖస్తుతికిఏవగింపు

బ్రౌనుదొరతత్వము

మహారాజశ్రీ సి. పి. బ్రౌన్‌దొరగారి సమాధానము - కుంభకోణముంచి యీచెన్నపట్నముతో చేరిన కొల్లూరివారి అగ్రహారంలో వచ్చి వుండే వరదాచారి అతివినయంతో సలాము చేసి వ్రాసుకొన్న మనవి యేమంటే—

నేను నిండా పేదవాణ్ణి గనుక జీవనానికి యేమిన్ని ఆధారములేక యీపట్నములో వసించి యుండే పెద్దమనుష్యులను అనుసరించి వారిల్లు యేదైనా జీవనము కల్పించుకో వచ్చునని తలచి యీరాజధాని చేరి యెటువంటి పెద్దమనుష్యులను ఆశ్రయించివప్పటికిని వాండ్లు పేదవాణ్ణి సంరక్షణచేసేటట్టు యెంతమాత్రమున్ను అనుపడలేదు. అయినే యేలినవారు యేలాగున సమస్త చరాచరాదులను సంరక్షణచేస్తున్నారో అలాగున పేదవాండ్లను సంరక్షణచేసినటువంటి బిరుదును తాము వహించి బహుమందిని సంరక్షణచేస్తున్నారనే కీర్తిని అనేకులవల్ల తెలుసుకొని దానివల్ల వాయొక్క లేమిడి అనే వ్యాపంగమును విడిచి, యెప్పుడు తమ దర్శనం అవునని సదా స్వామివారిని ప్రార్థిస్తున్నాను. గనక నాకు భేటియిచ్చి నాయొక్కమనవి చిత్తగించి పైన వ్రాసిన ప్రకారం తాము వహించియుండే దీనసంరక్షణ బిరుదును నాయందు వుంచి నాయొక్కదరిద్రమును పోగొట్టి యేదైనా వొక జీవనం దయచేయించి సంరక్షించవలెనని 'దైవం పురుషకారేణ' అనే వాక్యం ప్రకారం యేలినవారి స్వరూపమైన తమను చాలా ప్రార్థింపుచున్నాను. వేరే రక్షకులు యెవరున్ను లేరు. చిత్తగించవలెను.

1851 సం॥ జూలైనెల 16 తేది. వరదాచారి

బ్రౌనుదొర ముఖస్తుతులకు ముచ్చటపడడు. ఈజాబుక్రిందనే బ్రౌనుదొర వ్రాసియుంచిన నోటు యిది.

Johnson's life of Swift Page 411

"The love of ease is always gainning upon age and Swift had one temptation to petty amusements, peculiar to himself, what ever he did he was sure to hear applauded, and such was his predominance over all that approached, that all their applauses were probably sincere. He that is much flattered soon learns to flatter himself; We are commonly taught our duty by fear or shame: and how can they act upon the man who hears nothing but his own praises"—

౨

శ్రీమద్వేదశాస్త్ర - యితిహాస - పురాణ పరిశోధకులయిన శాంతశీల దమాద్యనంతకల్యాణగుణ పరిపూర్ణులయిన, దేవబ్రాహ్మణ పూజాదివిధేయులయిన రాజమాన్య రాజపూజితులైన మహారాజరాజశ్రీ శ్రీమాన్ సి. పి. బ్రౌనుదొరగారికి తమసేవకుడు సి. రంగనాయకులు (తాసు తిడుక్కైయంపూప్పి) అని ద్రావిడవేదప్రమాణము చొప్పున అనంతదండములు సమర్పించి వ్రాసుకొనునది నన్నపనులు. తమకు ముందుగా వొకసిటీ మన్ వ్రాసుకొన్నాను. అందులో నే నారు జవులుగల కుటుంబములు కలిగియుండుటవలన నాకుటుంబమును పోషించుటకు శక్తి లేకయుండుటవలననున్ను, యికమీదు నే నాకుటుంబము నుంచుకొని యెట్లా జీవించాలో మన్నాసనేసులు బుట్టినందువల్లనున్ను తమయొక్క సన్నిధికి వచ్చి నాకొకయుద్యోగము నిచ్చి రక్షించేటట్టు తమయొక్క ఘనాన్ని మిక్కిలి ప్రార్థించి వ్రాసుకొన్నాను. అది మొదలు డిసెంబరునెల ౧౨ తేదివరకు సుమారు రెండుమాసములు ప్రతిరోజున్ను యుదయకాలమందు ౮ గంటలకు చేరి తమయొక్క సన్నిధికి వచ్చి శేవించుకొని పోతూవుంటిని. యీడిసంబరునెల ౧౨ తేది పసులు నాకు జ్వరమున్ను, దగ్గున్ను కనిపించి అందుర్లనిండా క్రమముడి ఆవలజూచ తేది ౧౬ దినములకు స్వస్థమైనది. అటుపిమ్మట ౩౧ తేది బుధవారం రాత్రి ౯ గంటలకు పడుకొని రేపుజనవరినెల మొదలు తేదీగానున్ను, గురువారం మంచివారముగానున్ను వున్నది కాబట్టి రేపుమొదలుకొని శ్రీరంగారి సన్నిధికి పోయి శేవించుకొనిగానలసినది. అని మిమ్ముల నిండా ధ్యానించుకొని నిద్రపోయినపిదప, నిశివేళ రాత్రి ౧౨ గంటలకు సాక్షాత్స్వప్నమందు పరబ్రహ్మమైన శ్రీకృష్ణమూర్తి - శంఖు - చక్రం - గద - యీ యాయుధముల ధరించుకొని విలక్షణంగా ద్వాదశతిరుమణులు చాతుకొని పీతాంబరం కట్టుకొని యింతంతని చెప్పకూడనటువంటి ప్రకాశముతో నాయొక్క పడిపార్శ్వమందు వచ్చి నిలిచి - వరే - అని నన్ను తట్టిలేపి 'నీవు రేపుయుదయాన శ్రీరంగారివద్దికిపోవలెనని నీమనసులో ధ్యానించుకొని నుండు నా వే-అప్రకారం నీవు శ్రీరంగారి

(6 వ పేజీ చూడుడు)

దంపతుల ప్రతిబింబం

నేను ప్రతిదినము నియమముగా నొక గంటచొప్పున వీరికిఁ జదువు చెప్పుచువచ్చినచో రాబలసిన విద్య వీరికి [తన పిల్లలు] నచ్చెడిది. నేనిటులు చేయఁజాలక పోయినందులకు నాకును నా కుమారులకుఁగూడ నీ విషయమున చింత ఉండనే యుండెను. హరిలాలు తనయసంతుష్టిని పలుమాఱులు నాకడనే చెప్పెను. పలువురయెదుటఁగూడ ప్రకటించెను. మిగిలినవారు ఉదారతతోఁ జేశారని ఈ దోమ మనివార్యమని తలపోసి దీనిని సైరించిరి దీనికిఁగాను నా హృదయమున పశ్చాత్తాపములేదు; కాని యేమేని యున్నచో నది నేనా దర్శనుని తండ్రిని కానియే. కాని లోకసేవకొఱకు వీరి సుకుర్జ్ఞానము నాహుతిచేసితిని నా యభిప్రాయము. దీనికి మూలము అజ్ఞానమైననుఁగాక, అదిసద్భావ పూర్ణమయినదని నేనంగలను. నేను నారి 'చరిత్ర'మును తిన్నగాఁ జూచుటలో సోమరిని కాలేదు. ఇది తలిదండ్రులకు ఆవశ్యకర్తవ్యమని నాతలంపు. నేనింత ప్రయత్నిత్తి మొనరించియున్నను నాకుమారుల జీవనమునం దే దేని దోషము కలదేని అది నా ప్రయత్నలోపము వలన జరిగినది కాక మా దంపతుల దోషములకు ప్రతిబింబమని నా యుద్దేశము.

—మహాత్మాగాంధి

ఉపమాలు

అనాహతశక్తి

అనాహతచక్రము షష్ఠకమలములంగను మధ్యస్థానము నందుండుటవలన ఘనులనీ శక్తి ప్రబోధమునకు విశేషోపయోగముగనున్నది. అనాహతమునకు క్రిందను మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక చక్రములును, పైని విశుద్ధ, ఆజ్ఞా, పరాపర చక్రములును గలవు. హృదయస్థానము జీవాత్మస్థానము. జీవాత్మ ప్రాణశక్తులను భూలోక విషయవాసనలకు వినియోగించునదియును, సత్యలోకారోహణకు వినియోగించునదియును అనాహత శక్తి నిర్ణయింపగలదు.

—కాశీనాథుని నాగేశ్వరరావు

* * *

రాజకీయ మహాసిద్ధాంతబోధ

ప్రజల మేలే రాజుకర్తవ్యమన్నమాట మహాకవి కాళిదాసుఁడీ నాటకమునందుఁ జివరవఱకును మఱవలేదు. నాటకము యొక్క యంతమందుఁగూడ రాజుచేఁ జెప్పించెను. భరతవాక్యమునందు మొట్టమొదట రాజుకోరినదేమి? 'ప్రవర్తతాం ప్రకృతిహితాయ పార్థివః — 'ప్రజలహితమునకై రాజుప్రవర్తింపుగాక' అని భరతవాక్యముయొక్క యుద్దేశచరణము! అట్లు శృంగార నాయకుని చరితమువలననూడ ప్రజలహితము చేయుటయే రాజునకు పరమార్థమన్న రాజకీయ మహా సిద్ధాంతమును లోకమునకు బోధించినవాడు కాళిదాసు తప్ప మరి యొకఁడు కానరాడు.

—కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావు

* * *

పుట్టెడునేల

పూర్వము సాధారణముగా భూములను వెదచల్లి పంట పండించు వారుకలయు యున్నట్లును, ఆకుపోసి యూర్చు నాచారము లేనట్లును కన్పించుచున్నది. దీనింబట్టి యెన్ని విత్తనములు చల్లుటకు తగిన భూమియో, అని విత్తనముల కొలతబట్టి భూమి కొలత యేర్పడినట్లు తోచుచున్నది. అనఁగా కుంచెడు విత్తులు వెదజల్లుటకుఁ జాలిన భూమి కుంచెడునియు, తూమెడువిత్తు విత్తు భూమి తూమెడనియు, ఏరువువిత్తులు చల్లబడుభూమి యేరువునియు, పందువువిత్తులు చల్లబడు భూమి పందువునియు, పుట్టెడు విత్తులు చల్లబడు భూమి పుట్టెడునియు పిలువబడెను;

—కొచ్చర్లకోట రామచంద్ర వెంకటకృష్ణారావు

శ్రీకందుకూరి వీరేశలింగంపంతులు

శ్రీ నిడదవోలు వేంకటరావు

(గత సంచిక తరువాయి)

పంతులుగారు మొదటినుండీ మూఢవిశ్వాసములతోడను ఆచారములతోను నిండిపోయి కడుకట్టి పోయియున్న సంఘముతో నిరంతరము నానాముఖముల పోరాడవలసియుండుటచేత, ఆతనిలో రోషము, ఆగ్రహము ద్యోతకములవు తూండేవి. ఆతడు మత సంఘసంస్కరణ దీక్షాపర తంత్రుడగుట చేత పుర్వాచారము యెడనాతని కెవగింపు కలుగుచూండేది. 1911 సంవత్సరములో ఒకనాటి సాయంకాలము నేను, నాశం కృష్ణారావు, మంగిపూడి వేంకటశర్మ వీరేశలింగం పంతులుగారిని చూచుటకు వారితోటకు వెళ్లాము. పంతులుగారు మమ్మల్ని తోటలోని చెట్లమరుపల మధ్య త్రిప్పుతూ, తాను హిందూదేశంలోని అనేకప్రదేశములనుండి తెప్పించిన పూలమొక్కలను, ఫలవృక్షములను చూపుతూ, వాటినిగూర్చి వివరిస్తూన్నారు. ఇంతలో మా వేంకటశర్మ ఊరుకొనక ఒక చెట్టును చూపి మన పూర్వకవులు తమాలవృక్షమని వర్ణించినది ఇదేనాండీ! అని ప్రశ్నించాడు. దానితో పంతులుగారు ఆగ్రహోద్రుడై, మన పూర్వకవులు ప్రతి పనికిమాలిన మొక్కకు ఏదో పెద్దపేరు పెట్టి వర్ణిస్తూ వచ్చారు అంటూ మండిపడ్డాడు. వేంకటశర్మ పంతులుగారి కోపమిదివరకెఱుగని వాడనుటచేత, తెల్లబోయాడు. నాకు నవ్వువచ్చింది. మేము తోటనుండి తిరిగివస్తూ, మా వేంకటశర్మకు పంతులుగారి కోపస్వభావమును తెలిపి, సమాధాన పెట్టాము. పంతులుగారికి వచ్చిన కోపము వేంకటశర్మమీద కాదనీ, పరికి మాలిన చెట్లను పెద్దగా వర్ణించిన పూర్వకవులమీదనీ మేము నుకున్నాము. అర్థరహితములైన, అసత్యదాయకములైన పూర్వాచారాలతోను, పూర్వ పద్ధతులతోను ఆతడు నిరంతర మూ పోరాటాలు సాగిస్తూండుటవల్ల ఆతనికి వాటిని వెనకటవకు తెచ్చినప్పుడెల్లా వాటిమీద నొకవిధమైన వైరుధ్యం కలుగుచూండడం సహజమైపోయింది.

వీరేశలింగం గొప్ప స్త్రీవిద్యాభిమాని స్త్రీ విద్యాభివృద్ధికీ, విజ్ఞానానికీ అవసరములగు నవీన పుస్తకములను రచించెను స్త్రీ విద్యావశ్యకతను, స్త్రీ స్వాతంత్ర్యమును, సమానసత్త్వములను, నిరూపిస్తూ అనేక వ్యాసములను రచించెను. పంతులుగారి పేరు నెలకొల్పబడ్డ వీరేశలింగం థియాసాఫికల్ హైస్కూలులో చదువుకునే విద్యార్థినులపు వేతనము లక్కరలేకుండా ఉచితముగా విద్య గరపు ఏర్పాట్లను చేయించెను. దేశము వృద్ధిలోకి రావలెనన్న పురుషులతో సమానహక్కు స్వత్వములు, విద్య, విజ్ఞానము స్త్రీలకుకూడ ముఖ్యావసరములని అతని అభిమతము. ఆ ఆదర్శమునే దృష్టిలో పెట్టుకుని తన జీవితాంతము వరకునూ పాటుపడెను.

సంఘములో కులభేదములతో కూడిన హెచ్చుతగ్గు లండరా దనియు, భగవంతుఁడు సృష్టింపబడ్డ సకలమానవులూ సోదరభావముతో, అన్యోన్య ప్రేమ సహకారములతో మెలగవలయుననీ, అతని విశ్వాసము. ఈ విశ్వాసమునే తన మనస్సులో పెట్టుకుని నిమ్నజాత్యుద్ధరణమునకు బూనుకొని వారి యభివృద్ధి కెంతో పాటుపడెను తాను బ్రహ్మసమాజంబంధి యగుటవలన అస్పృశ్యత నెప్పుడు పాటింపకుండుటయే కాకుండా దాని నివారణ కొఱకు తోడ్పడెను. వీరేశలింగం పంతులు మత సంఘ పాశసంస్కరణ విషయములో సామ్యవాద సిద్ధాంతములనే మనస్సులో పెట్టుకుని ధైర్య సాహసములతో నీ మహోద్యమములను చేపట్టెను. అంగుచేతనే అతని సంస్కరణములు ఎవ్వరో కొందరు పూర్వాచార పరాయణులనుకునే వారికి తప్ప, తక్కిన సకల కులములవారికిని, వర్ణములవారికిని సర్వకాలములయందును సమాదరణీయము అవుతూనే యున్నాయి. ఈతని సామ్యవాదమునం దొక విశేషముకూడా యుండి. వర్గచైతన్యమును కలిగించి సకలవర్గముల వారిలో ఏకీభావము కలుగజేయుటయే ఈతని ఆశయము ప్రయత్నముగాని, వర్గపోరాటములను రెచ్చగొట్టి కులముల మధ్యను, జాతుల మధ్యను, వర్గముల మధ్యను నిరంతర సంక్షోభములను పోరాటములను కలిగించుట ఆతని కార్యవిధానము కాదు. మతములోను, సంఘములోను ప్రబలియున్న చెట్టలను కొలగజేసి, వాటిని సర్వజనసేవ్యంగా జేయుటకే ఆతడు పలువిధములుగా ప్రయత్నములు చేసెనుగాని, మతసంఘవిశ్వాసమున కెప్పుడును ఆతడు బూనుకొనియుండలేదు. అందువల్లనే తెలుగు దేశములో ఆతడు స్థాపించినట్టి సంఘములు కేవలం ఆతని ప్రవేశపెట్టిన సంస్కరణ సిద్ధాంతముల కాతని జీవితకాలంలో తీవ్రమగు ప్రతిఘటనలను సాగిస్తూవచ్చినా కాలానుసారంగా రాను రాను ఆసంస్కరణములనే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తెలుసుకొనియో, తెలుసుకొనకో సంఘం ఆచరిస్తూ, అనుసరిస్తూ తనలో జీర్ణంచేసుకొంటూనేయుండి. అందుచేతనే వీరేశలింగంపంతులు నిత్యజీవి. శాశ్వతుడు. ప్రవక్త!

కొలదిరోజులలో ఆంధ్రదేశ కమ్యూనిస్టుసంఘమువారు పంతులుగారి వర్ధంతి దేశమంతటా ఉత్సాహంతో జరుపబోతున్నారని కమ్యూనిస్టుసోదరులు నాతో చెప్పియున్నారు. మిక్కిలి ఆనందించాను. అంతటితో చాలదు. పంతులుగారి అభిమానులు కొందరు ఏటేటా తద్దినము పెట్టినట్లుగా ఆయన మృతదినమును కడతేరుస్తూన్నారు పంతులుగారు చేసిన సేవకు ఆంధ్రదేశము మాపుతూన్న కృతజ్ఞతకు మనం సిగ్గుతో తలవంచుకోవలసివస్తోంది. ఆదినమున తెలుగు దేశములోని కవులు సమావేశమగుచు ఆంధ్రవాఙ్మయాభివృద్ధిగూర్చి చర్చించి ఆన సరములను మార్పులను సూచిస్తూండాలి సంఘసంస్కర్తలు సమావేశమవుతూ సంఘాభివృద్ధికి కలుగ వలసిన సంస్కరణలను ప్రచారంచేయాలి. అప్పుడే తెలుగుజాతి పంతులువారియెడల నిజమైన భక్తివిశ్వాసములు చూపుతోందని మన మనుకోవచ్చును.

గ్రంథపరిచయం

కులశేఖరకృత్యకృంతని

[శ్రీ విద్యాస్రవంతి, రచయిత: జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ స్వాములవారు. క్రౌన్ సైజు 11 పుటలు వెల. రూ. 1]

ఈ సంగ్రహ గ్రంథము తీక్ష్ణములగు యుక్తులను ప్రతిపాదించుచు, కులాగ్రహ కంత్రిమును, శత్రోత్పత్తిగు సాధనాన్ని నానమును ఖండించుచున్నది. మఱియు, ఈ గ్రంథము జగన్నాథపండితరాయల 'స్వయాలోకల్పిత'మని గూడ రూపించుచున్నది.

సాధనా ప్రణాళిని గుర్తించి చెప్పదగిన విషయమును 'కాలతస్కరమర్దన'ని గురించి నిరూపించుచునప్పుడే చెప్పియుంటిమి. ధరతు. ఇక కులాగ్రహ కర్తృత్వ విషయము పండితుల దృష్టి నాకర్షింపదగి యున్నది. పదకొండు పుటల లఘుగ్రంథము వెలను ఒక రూపాయి యనుట ఆశ్చర్యకరము.

శ్రీ నిర్వికల్పానందస్వామి.

* * *

నేటినటుడు వగైరా

[శ్రీ కొప్పరపు సుబ్బారావు. ధర రూపాయి. ప్రతులకు బెజవాడ గవర్నరుపేటలోని పి. ఆర్. అండ్ సన్స్‌కు రాస్తే దొరుకుతవి.]

ఈ గ్రంథములో నేటి నటుడు, చేసిన పాపం, అల్లీయుతా అనే మూడు నాటకలున్నవి. నేటినటుడు, నేటినటనను, నటన అంటే నేటినటులలో ఉండేఅభిప్రాయాలను ఎక్కిరిస్తూ, ఉండవలసిన రీతిని సూచిస్తూన్నది. 'చేసిన పాపం' అనేది నేటి యువకులలో బయలుదేరిన ఒకబూటకాన్ని తునాతునకలుచేసి ఈ దొంగపశ్చాత్తాపం పుత్త బూటకమని నిరూపిస్తున్నది. అల్లీయుతా-సముజ్వలమైన అల్లరినాటిక. దీనిలో గూడ నేటి కొన్ని బూటకపు జీవికలు వెక్కిరింపబడినవి. సుబ్బారావుగారి రచనలో-యిచ్చిన సంహాల్లో - ఎంతో దూరదృష్టి, పరిణతి ప్రతిఫలింపబడుతున్నవి.

* * *

బింకుగారబ్బాయ్

[శ్రీ శరచ్చంద్రుల కృతికి శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారి అనువృతి. ధర 12 అణాలు. బెజవాడ గవర్నరుపేటలోని వరైటీ ఏజన్సీస్‌వారి దగ్గర ప్రతులు దొరుకుతవి.]

శ్రీ శరచ్చంద్రులు తెలుగు పాఠకులకు కానికి అనువాదాలవల్ల ఇంచుమించుకొట్టిపిండిఅయ్యారు. వారి చాలా పుస్తకాలు తెలుగులోనికి వచ్చినవి. ప్రకృత గ్రంథము ఈ మధ్య భారతిలో ప్రకటింపబడినదూడ. శివరామశాస్త్రిగారి అనువాదం ప్రత్యేకించి చెప్పకోతగ్గది. కు. స్వా

* * *

గ్రంథస్వీకారం

నీవూ-నీ-పుట్టుక

[శ్రీ వి. ఆర్. శాస్త్రి, బి. ఎస్. సి. ధర, తొలిది పావలా, మలిది అరణాలూ]

కందుకూరి వీరేశలింగం చరిత్ర

[శ్రీ సుంకర సత్యనారాయణగారి బుర్రకథ. ధర పావలా].

ప్రహసనాలు

[శ్రీ. శే. కందుకూరి వీరేశలింగంగారు. ధర ఆరుఅణాలు]

ప్రతిమ

[ప్రయాగ కోదండరామశాస్త్రి చదలవాడ పిచ్చయ్యగార్ల నాటిక. ధర ఆరణాలు]

పై అయిదున్నూ, బెజవాడ గవర్నరుపేటలోని ప్రజాశక్తి కార్యాలయానికి వ్రాస్తే దొరుకుతవి.

సంఖ్యాజ్యోతిషము

[శ్రీ మహేంద్రవాడ వీరగణపతిశాస్త్రి. ధర, రూపాయి. యానాంలోని ఫ్రెంచి గవర్నమెంటు సెంట్రల్ స్కూలులో టీచరైన గ్రంథకర్తకు రాయాలి].

ధర్మజిజ్ఞాస

[శ్రీ దూర్వాసుల నరసింహమూర్తి. ధర, రూపాయి. పశాఖపట్నంలోని నక్కపల్లిలోని రచయితకు వ్రాయాలి.]

ఎక్కడికి?

[శ్రీ ముద్దకృష్ణ. ధ, 12 అణాలు బెజవాడ గవర్నరుపేటలోని వరైటీ ఏజన్సీస్‌వారి దగ్గర కాపీలు దొరుకుతవి]

ముందుజాగర్తలు

'లీలాశుకం'

వారే-వారే నాగ్గూడా కాస్త ఉపదేశం చెయ్యరా, యీ కాటకంరోజులు గడవలేక ఛస్తున్నాను. అని నూరిని ప్రాధేయపడటం ప్రారంభించాను.

వాడు ఎక్కడ నమ్మజోనని మూసుకడుపుకు దొంగవేదిళ్లన్నట్లు - ఎక్కడ లేని ఆర్తినా గొంతుకలోకి తెచ్చుకున్నాను.

నాబోటి అల్పామనుషులు ఎలానుంబతికేదీ అని నుసిలాను.

ఇంతకీ ఆ నారాయణమూర్తి ఏంరాళ పెట్టాడో అని వగలుపోయాను.

వొరే యిని చేసులుకావు. కాళ్లు అని వాడి చేతులుచ్చుకున్నాను. పుచ్చుకున్నవి చేతులు. కాళ్లని అంటోం, పసువు అని ధ్వనిస్తున్నానా... ఎబ్బే, నన్ను నేను కించపరుచుకుంటున్నాను.

ఏమిట్రా-మరీ ఆగడం? అని వాడు కసిరాడు.

మహాయమగా నటించడం మొదలుపెట్టాను. పోన్లేరా మరీనూ, ఆ గట్లుకాకా లూ, తిరుగుళ్లూ తిరుమకటా నీకే తెలుసు ననామహాగర్వం? స్నేహితుణ్ణి, ఛస్తూంటిని గదా...అంతా ఇడెందురా నాయినా అని అంగలార్చాను.

గురువాజ్ఞలేనిదే వొరే పిట్టకైనా చెప్పను. అని సత్యప్రమాణంచేశాను. నా అంతవాడు నీకు శిష్యుడంటే నీకు ఎంత ఇదో ఆలోచించుకోరో వొరే అని అభినయం చేశాను. తమలపాకుతోడిమెయినా చేతిపడకుండా సూరి యీరోజుల్లో సెర్గకొన్నాడు. మాటలా, వాడికీ విషయంలో ఎంత అనుభవం, ఎంత సార్వీసు!

నాకు మట్టుకు ఏం తెలుసూ? అనివాడు ముసిముసినవ్వులు నవ్వేదాకావాడిప్రాణాలతోడేశాను. తాటాకులుకట్టడం పూర్తికాలా? అని వాడు అనటం లగాయితు, మూలసూత్రాలు తప్పనాకేం తెలుసూ? అని వాడు అనేదాకా, కంగులు తెంచాను. పొర్కు సాక్షేం.

'ఎగేయడం నేర్చుకోముందు' అని సూరి నసిగాడు.

'మనం ఎప్పుడూ ఎగెయ్యడానికి సిద్ధమే. పైవాడు ఊరుకు టాడా? గోల్లూడకొట్టి పసూలు చెయ్యడట్రా? అని అన్నాను. నిజమే. ఎప్పటి సంచేహాలు అప్పుడే దులిపి నివర్తి చేసుకోకపోతే - మధ్యదారిలో మరీ అపాయం. వొకసిగరెట్ లంచం పెట్టాను. టుప్ టీకగాపోనీక భావ్యంబతాయించాలి బ్రాన్లీ! అని వుపాఇదర్శాను. సూరి వరేణ్యులను శ్రద్ధగా ప్రవగాహనచేసుకుంటే చాలామందిని ఏకలాటున చదివిపారేసినట్లు.

'ఏమున్నై-బుద్ధి సూక్ష్మంతో పరిస్థితులను ఎదుర్కోవాలి. గట్టిదెబ్బతీయాలి. ఆ

(6 వ పేజీ చూడుడు)

హెచ్చరిక! హెచ్చరిక!!

TRADE MARK

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్లయందును మా ఏజంట్లద్వారా అమ్మబడుచున్నవి. ప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కొర్వలేక, కొందరు యితరులు మాదగ్గరనున్నవని, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేజీపైనను, బుడ్డిపైనను పైన కనబరచిన "ధన్వంతరి"మార్కు" ముద్రను, యుండుట చూచిన ఎంతమాత్రము మోసముయుండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిచోట్లయందును మా రిజిష్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్స్.

ముఖ్యము ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 118, సెనియప్పనాయకన్ వీధి, పి.టి

నటీమణులవలె మీశరీరసౌందర్యమును కాపాడుకొనుడు!





జ్వరమునుంచి కాపాడుకొండి!

కార్నిక్

ఏగ్యూ మిక్సర్

మన్యజ్వరము, మలేరియా, వంతుజ్వరము మొదలైనవాటిని పోగొట్టుటకు ప్రసిద్ధమైన ఔషధము. కేవలం 2, 3 డోసులు తీసుకొన్నంతమాత్రము నే జ్వరమువదలి, రోగికి విశ్రాంతికలుగుతుంది.

కార్నిక్ బ్రదర్సు, పి. సి. రోడ్, బొంబాయి. 4

అమర్ చెంద, శోభాచెంద పి. టి. మద్రాసు

మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.

లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు : లాహోర్.

విశ్వాసమును పురిగొల్పు అంకెలు

1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.

(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)

అమలులో నున్న వ్యాపారం	10-1/4	కోట్లు	పైగా
మొత్తం ఆస్తులు	,, 2-1/2	,,	
జీవిత ఫండ్	,, 2-1/3	,,	

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.

మా ఎక్స్‌పాన్షన్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.

సి. ఆర్. కేషర్, ఎం. ఏ., బ్రాంచిమేనేజరు :

లక్ష్మీ యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

4/105, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

TOOLS

"లెస్‌లియే"

పనిముట్ల శ్రేష్ఠతను వెల్లడించు ప్రేమమార్కు.

శ్రేష్ఠమైనట్టియు, సక్రమముగా తయారు చేయబడినట్టియు పనిముట్టుతో పనిచేయుటకు సంతోషముగానుండును. కార్మికునకు ఈ విషయము బాగుగా తెలియును. అందుచేతనే కార్మికులు "లెస్‌లియే" పనిముట్లే కావలెనని కోరుచుందురు.

లెస్‌లియేలో వివిధరకములపనిముట్లు ఉన్నవి:-

వివిధరకముల సుత్తెలు, బరమా, చేతి రంపములు, తదితర రంపములు, గొడ్డళ్లు, పాఱలు, సమ్మెటలు, వివిధరకముల వ్యవసాయపరికరములు గలవు.

సక్రమమైన టెంపరుతోకూడిన శ్రేష్ఠమైన ఉక్కుతో తయారుచేయబడినవి.

LESLIE TOOLS — LESLIE & CO. (PUNJAB) LTD. LAHORE

డబ్లియు. లెస్లీ అండ్ కో. (పంజాబ్) లిమిటెడ్.
గ్రాండ్ ట్రంకురోడ్, లాహూరు.
క్లయివ్‌స్ట్రీట్, కలకత్తా, ఫోర్టు, బొంబాయి.

త్రి రేపరు

HAMAM

ప్రియతమమైన సబ్బుకు

మీ ప్రియతమ మగు హమామ్ సబ్బు రేపరు అచ్చువేయుటకు ఇదివరకుఉపయోగించబడు నిరా దొరకనందువల్ల యుద్ధసమయమునందు శుభ్రమగు తెల్ల కాగితము రేపరులో సప్లయి చేయబడును. గనుక దానికై నిరీక్షింపుడు.

మా మ్

A TATA PRODUCT

స్నానమునకు గొప్ప సబ్బు

టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్., తాతాపురం మరియు బొంబాయి.

ముఖస్తుతికి ఏవగింపు

(2-వ పేజీతరువాయి)

వద్దికి పోవద్దు. నీవద్ద 'సారార్థసంగ్రహము' ను గ్రంథమున్నదే యీగ్రంథమును వేరే కాగితములు తీసి చక్కగా వ్రాసినతర్వాత నీవు ధోరగారి వద్దికి కొంచపోయి సమర్పించి సేవించుటంటు, లే, గాని యింతకు ముందు పోవద్దు' అని ఆజ్ఞాపించి పోయిరి. అటుపిమ్మట లేచి ఆజ్ఞ యిటువంటిదా యని యెంచుకొని, ఆ ప్రకారమే మరునాడు కాగితములు తీసుకవచ్చి యీగ్రంథమును వ్రాసి తమకు తెచ్చి సమర్పించి సేవించుకొన్నాను. వొకవేళ మీరు నావద్ద యీ గ్రంథము లేకనా తెచ్చియిస్తి రని నామీద కోపం చేసుకొనే పక్షమందు నేను ప్రమాణములతోటి చెప్పుతున్నాను. మీరు సకలమైన వేద శాస్త్ర యితిహాస పురాణములు శోధించి చూచినారు. మీవద్ద సకలమైన గ్రంథము లున్నవి యీ సారార్థసంగ్రహ మను గ్రంథమున్నయున్నది. దేవుడు ఆజ్ఞాపించిన ప్రకారం వ్రాసి తెచ్చి మీకు సమర్పించి సేవించుకొన్నాను. యింతే కాని మరి వేరే లేదు మరియు నేను యీ కుటుంబము నుంచుకొని పడే శ్రమ యింతింతని చెప్పకూడదు (Pity the god did not happen to know that I already possessed this poem. నావద్ద యీ గ్రంథ మున్న దనే దైవము తెలుసుకోలేకపోయినా డని విచారించుచున్నాను.) మిమ్ములనే నాకు దిక్కనిన్ని, రక్షకులనిన్ని సత్యంగా నమ్మియున్నాను. యెట్లాగంటే ప్రహ్లాదచరిత్రలో యుండేటటువంటి పద్య దృష్టాంతములు చెప్పుచున్నాను.

శ. "ఎన్నడు మాకు దిక్కు గల
దెన్నడు దైత్యునిబాధ మాను నే
మెన్నడు వృద్ధి బొంద గల
మెవ్వడు రక్షకుడంచు దేవతా
కిన్నర సిద్ధ సాధ్యముని
ఖేచర నాయకు లాశ్రయించి రా
పన్నగతల్పు భూరిధవ
బంధవిమోచను పద్మలోచనన్."

అని దేవతాగణము లంతానున్ను ఆ శ్రియఃపతిని ఆశ్రయించి యెట్లా మొర పెట్టినో- ఆప్రకారమే యెప్పుడు నాకు దిక్కు కలగపోయినదో, యెప్పుడు అన్నాసికి శ్రమపడుతానే బాధ మానిపోయినదో, అని ప్రలాపించి మిమ్ముల యాశ్రయించి మీ పాదములలో వచ్చిపడ్డాను. యింకా మీ రెటువంటివారంటే-క."గుణనిధి యసుప్రసన్నుని, గుణము లనేకములు గలవు గురుకాలునిన్, గణతింప నశక్యంబులు, ఫణిపతికి బృహస్పతికిని భాషపతికిన్." అని యుపకారము మొదలయిన యనేక సద్గుణములను యింత అంత అని లెఖ్ఖ పెట్టుటకున్ను చెప్పుటకున్ను యెవరికిన్ని శక్యము లేదు. యిటువంటి సద్గుణములు కలిగిన మిమ్ములనే, క. "బలయుతులకు దుర్బలులకు, బల మెవ్వడు నీకు నాకు బ్రహ్మాదులకున్, బల మెవ్వడు ప్రాణులకును, బల మెవ్వం డట్టి విభుడు బలము గంద్రా." అని యేయొక్క ఆధారమున్ను, బలమున్ను లేనివారికి మీరు బలంగా యుండేటందువల్ల- యటువంటి మీరు నాకునున్న బలఁ- ఆధారం మీరు తప్ప వేరే ఎవరున్ను లేదు. యింకానున్ను క. "దిక్కులు కాలముతోనే, దిక్కున లేకుండు గలుగ దిక్కులు మొదలై, దిక్కుగలలేనివారికి, దిక్కెయ్యది నాకు నదియె దిక్కు మహాత్మా"అన్న పేదలకంతానున్ను మీరేదిక్కుగా యుండేటందువల్లనున్ను నావంటి దిక్కులేనివారికిన్ని మీరే దిక్కని నిండానమ్మియున్నాను సత్యంగా నాకు మీరేదిక్కు, యింకయెవరు లేరు.

యిదిగాక నాకు తెలుగున్ను, అరబ్బీయున్ను, ఇంగ్లీషున్ను వ్రాయను చదవను తెలుసును. మరియు యింగ్లీషులెఖ్ఖలున్ను బాగా తెలుసును. చక్కగా లెఖ్ఖ వేయగలను. వీటిలో యెందులోనైనా నాన్ను వొకపని యిచ్చినన్ను రక్షించవలయు నని తమయొక్క పాదారవిందమును ఆశ్రయించి శరణుజొచ్చినాను. యిదిగాక శ్లో॥ "శంఖు-చక్రగదాపాణి, ద్వారకానిలయాచ్యుత, గోవింద పుండరీకాక్ష, రక్ష మాం శరణాగతం." అని ద్వారకలో వుండే శ్రీకృష్ణుని ద్రౌపదీదేవి వద్దికి పోవద్దు. నీవద్ద 'సారార్థసంగ్రహము' ను గ్రంథ మున్నదే యీగ్రంథమును వేరే కాగితములు తీసి చక్కగా వ్రాసినతర్వాత నీవు ధోరగారి వద్దికి కొంచపోయి సమర్పించి సేవించుటంటు, లే, గాని యింతకు ముందు పోవద్దు' అని ఆజ్ఞాపించి పోయిరి. అటుపిమ్మటలేచి ఆజ్ఞ యిటువంటిదా యని యెంచుకొని, ఆ ప్రకారమే మరునాడు కాగితములు తీసుకవచ్చి యీగ్రంథమును వ్రాసి తమకు తెచ్చి సమర్పించి సేవించుకొన్నాను. వొకవేళ మీరు నావద్ద యీ గ్రంథము లేకనా తెచ్చియిస్తి రని నామీద కోపం చేసుకొనే పక్షమందు నేను ప్రమాణములతోటి చెప్పుతున్నాను. మీరు సకలమైన వేద శాస్త్ర యితిహాస పురాణములు శోధించి చూచినారు. మీవద్ద సకలమైన గ్రంథము లున్నవి యీ సారార్థసంగ్రహ మను గ్రంథమున్నయున్నది. దేవుడు ఆజ్ఞాపించిన ప్రకారం వ్రాసి తెచ్చి మీకు సమర్పించి సేవించుకొన్నాను. యింతే కాని మరి వేరే లేదు మరియు నేను యీ కుటుంబము నుంచుకొని పడే శ్రమ యింతింతని చెప్పకూడదు (Pity the god did not happen to know that I already possessed this poem. నావద్ద యీ గ్రంథ మున్న దనే దైవము తెలుసుకోలేకపోయినా డని విచారించుచున్నాను.) మిమ్ములనే నాకు దిక్కనిన్ని, రక్షకులనిన్ని సత్యంగా నమ్మియున్నాను. యెట్లాగంటే ప్రహ్లాదచరిత్రలో యుండేటటువంటి పద్య దృష్టాంతములు చెప్పుచున్నాను.

శ. "ఎన్నడు మాకు దిక్కు గల
దెన్నడు దైత్యునిబాధ మాను నే
మెన్నడు వృద్ధి బొంద గల
మెవ్వడు రక్షకుడంచు దేవతా
కిన్నర సిద్ధ సాధ్యముని
ఖేచర నాయకు లాశ్రయించి రా
పన్నగతల్పు భూరిధవ
బంధవిమోచను పద్మలోచనన్."

అని దేవతాగణము లంతానున్ను ఆ శ్రియఃపతిని ఆశ్రయించి యెట్లా మొర పెట్టినో- ఆప్రకారమే యెప్పుడు నాకు దిక్కు కలగపోయినదో, యెప్పుడు అన్నాసికి శ్రమపడుతానే బాధ మానిపోయినదో, అని ప్రలాపించి మిమ్ముల యాశ్రయించి మీ పాదములలో వచ్చిపడ్డాను. యింకా మీ రెటువంటివారంటే-క."గుణనిధి యసుప్రసన్నుని, గుణము లనేకములు గలవు గురుకాలునిన్, గణతింప నశక్యంబులు, ఫణిపతికి బృహస్పతికిని భాషపతికిన్." అని యుపకారము మొదలయిన యనేక సద్గుణములను యింత అంత అని లెఖ్ఖ పెట్టుటకున్ను చెప్పుటకున్ను యెవరికిన్ని శక్యము లేదు. యిటువంటి సద్గుణములు కలిగిన మిమ్ములనే, క. "బలయుతులకు దుర్బలులకు, బల మెవ్వడు నీకు నాకు బ్రహ్మాదులకున్, బల మెవ్వడు ప్రాణులకును, బల మెవ్వం డట్టి విభుడు బలము గంద్రా." అని యేయొక్క ఆధారమున్ను, బలమున్ను లేనివారికి మీరు బలంగా యుండేటందువల్ల- యటువంటి మీరు నాకునున్న బలఁ- ఆధారం మీరు తప్ప వేరే ఎవరున్ను లేదు. యింకానున్ను క. "దిక్కులు కాలముతోనే, దిక్కున లేకుండు గలుగ దిక్కులు మొదలై, దిక్కుగలలేనివారికి, దిక్కెయ్యది నాకు నదియె దిక్కు మహాత్మా"అన్న పేదలకంతానున్ను మీరేదిక్కుగా యుండేటందువల్లనున్ను నావంటి దిక్కులేనివారికిన్ని మీరే దిక్కని నిండానమ్మియున్నాను సత్యంగా నాకు మీరేదిక్కు, యింకయెవరు లేరు.

యిదిగాక నాకు తెలుగున్ను, అరబ్బీయున్ను, ఇంగ్లీషున్ను వ్రాయను చదవను తెలుసును. మరియు యింగ్లీషులెఖ్ఖలున్ను బాగా తెలుసును. చక్కగా లెఖ్ఖ వేయగలను. వీటిలో యెందులోనైనా నాన్ను వొకపని యిచ్చినన్ను రక్షించవలయు నని తమయొక్క పాదారవిందమును ఆశ్రయించి శరణుజొచ్చినాను. యిదిగాక శ్లో॥ "శంఖు-చక్రగదాపాణి, ద్వారకానిలయాచ్యుత, గోవింద పుండరీకాక్ష, రక్ష మాం శరణాగతం." అని ద్వారకలో వుండే శ్రీకృష్ణుని ద్రౌపదీదేవి

శరణు వేడినమాత్రములోనే శ్రీకృష్ణుడు యెట్లా అక్షయవస్త్రములిచ్చి రక్షించినో-ఆప్రకారమే నేనున్ను యీభూలోకమందు మీరే నాకు రక్షకులనిన్ని, దాతయనిన్ని, తండ్రి యనిన్ని, దేవు డనిన్ని, మిమ్ములను నమ్మి ధ్యానించుకొని శరణుజొచ్చినాను. నన్ను యేవిధాన నా రక్షించేమీ భారంగా వుంటున్నదీ నేను మిమ్ములనే సత్యంగా శరణు[illegible] నాను. నా యొక్క నివాసస్థలం యే[illegible]వున్నదో భద్రయ్యతోటసందులో కా[illegible]డైన తమ యొక్క నిండా అణకువగ[illegible]డుడను

సి. రంగన[illegible]కులు.

చెన్నపట్నం 1852 సం॥ జన[illegible]ల 8-వ తేది.

కస్తూరిబా స్మారక నిధికి విరాళాలివ్వండి

ఠక్కరుబాబా విన్నపం

చెన్నపురి, మే 18 :

'కస్తూరిబా స్మారకనిధికి విరివిగా విరాళాలివ్వండి' అని నిన్న సాయంత్రం స్మారకనిధి కార్యదర్శి ఠక్కర్ బాబాగారు గోఖలేహాలులో మేయరు డా॥ నియంతుల్లాగారి అధ్యక్షతను జరిగినసభలో విన్నపంచేశారు. నిధివినియోగ విషయంలో ఎవ్వరికీ సందేహం వుండనవసరంలేదనీ, గ్రామాల్లో వుండే స్త్రీజనవుద్ధరణకు, విద్యాభివృద్ధికి ఈ ధనం వినియోగించబడుతుందనీ, పనూళ్లలో 100 కి 75 వంతులు ఆయారాష్ట్రాలకే వినియోగిస్తామనీ, మహాత్ముని జన్మదినోత్సవానికి 75 లక్షలు సంపూర్తి కావాలనీ, నిధివినియోగ వివరాలు మహాత్ముడు మౌనవ్రతవిరమణానంతరం చెబుతాడనీ చెప్పారు.

శ్రీ సి. రాజగోపాలాచారి ది. బ. వి. భాష్యం అయ్యంగార్, డా. తిరుమూర్తి గారలు నిధికి ప్రజలందరూ యథాశక్తిని తోడ్పడటం ధర్మమని బోధించారు. కె భాష్యంగారి అభివందనాలతో సభ ముగిసింది.

అనంతరం గుజరాతీ మండలి అధ్వర్యాన జరిగిన సభలోగూడా ఠక్కర్ బాబాగారు విరాళాలకై విజ్ఞప్తి చేశారు.

పెక్సుపైలు ధరల నిర్ణయాధికారి

చెన్నరాష్ట్రంలో నూలుగుడ్డల గరిష్ఠ ధరలను నిర్ణయించే అధికారం రాష్ట్రీయ పెక్సుపైలు కమిషనరుకు కలదని మదరాసు గవర్నరుగారు ప్రకటిస్తున్నారు.

జిల్లాలనుండి పట్నానికి వచ్చు రేషన్లు

ధాన్యం హెచ్చుగావున్న ఉభయగోదావరి మండలాలు; కృష్ణా, గుంటూరు, నెల్లూరు డ॥ ఆర్కాటు, తంజావూరు తిరుచునాపల్లి జిల్లాలలో భూవసతి గలిగి చెన్నపట్నంలో వుంటూవుండే భూఖామందులకు స్వంతవాడకానికి కని ఇంతవరకు ఒకసారి రెండు బస్తాలబియ్యం లేదా నాలుగు మణుగులు మించకుండా తెచ్చుకోనిచ్చేవారు. ఇప్పుడు మూడునెలల రేషను అనగా ఆరుబస్తాలుగాని 12 మణుగులు గాని తెప్పించుకోవచ్చుననే సౌకర్యం జేయబడింది. ఈ నిబంధనకు రేషనుఅమలు జరిపిన జిల్లాప్రాంతాలకు వర్తింపజేసే విషయాన్ని ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

పోలవరం ప్రాజెక్టుక్రింద నీటితీరువాయి రేట్లతగ్గింపు

తూ॥ గో॥ జిల్లాలో పోలవరం ఐలండు ప్రాజెక్టుక్రింద వ్యవసాయ ప్రోత్సాహానికి గాను 1347 ఫసలినుండి 1358 ఫసలి చివరవరకు నీటితీరువాయి రేట్లు తగ్గించి ఈ క్రిందివిధముగ వసూలుచేసెదరు. ఒకదానికి పల్లపు సాగుకు (మొదటిపంట) రూ 5-12-0 మెట్టసాగుకు (మొదటిపంట) రూ 2-14-0 ఎకరానికి రెండుపంటలంటే రూ 8-10-0 పల్లపుభూమిలో రెండవ సాగుకు మూడవ సాగుకు ఎకరానికి రూ 2-14 0.

పట్నంలో వట్టిపోయిన ఆవులు

చెన్నపట్నంలో వట్టిపోయిన ఆవుల సంరక్షణ కోసం ప్రభుత్వంవారు 1942 ఆగస్టులో ఒకస్కీము తయారు చేశారు. అప్పుడు పరిస్థితులు సర్దాగా లేకపోవుటవల్ల, రవాణా సౌకర్యాలు లేకపోవటంవల్ల అప్పుడా స్కీమును వాయిదా వేశారు.

1943 సెప్టెంబరు 21 వ తేదీన రాష్ట్రీయ పశుసంపద్ధి సంఘము సమావేశమైంది మెల్లిగా ఈ ఆవులను రోడ్డువెంట తోలుకపోవచ్చునని వారు సూచించారు. తరువాత సహకార సంఘాల రిజిస్ట్రారునూ వెటర్నరీ డైరెక్టరును సంప్రదించి పొన్నేరి తాలూకా కంబం రిజర్వు ఫారెస్టులో వాటికి మేతకు ఒక బయలు ఏర్పరుపబడింది.

8 గురు డెటినూల విడుదల

శ్రీ ఎన్. శంకరయ్య, మరి 7 గురు డెటినూలు తంజావూరు జెయిలునుంచి నిన్న విడుదలైరి. ఇంక దాదాపు 250 మంది డెటినూలు అక్కడ వుండురని తెలియుచున్నది.

ముందు జాగర్తలు

[2వ పేజీ తరువాయి]

గుంటూరు బండివొచ్చిదా ? అనడిగావో నీపని హజామతే. నీ వెంహామేనా చూడడు. నెమ్మదిగా-అది నీ సహజగాత్రం చేసుకో- 48 డౌన్, ఇన్ లైనొస్తుందా అనాలి. లాలనగా అడగాలి.

'వాడు, ఫరవాలేదు వొస్తుందండీ.' అనేస్తాడు. అడుగు ముందుకువెయ్. నిన్ను ఎవ్వరూ-ఏమీ అనరు !

'48, ఓ, 44 గో ఎలా తెలియడం? అన్నాను.

వాయనమ్మా, గైడ్ చదవాలి. వైల్వేగైడ్ చదవీ, గ్రామస్తులు పంచాంగం చదివీ చెడ్డవాడులేడు. చదవటం తెలీకా, వొరవలేకానూగాని. అని నూరిముక్తాయించాడు. ఏది ఎన్ని నిమిషాలకు ఎరైవలో-ఎన్ని నిమిషాలకు డిపార్చరో-హృద్గతమైపోవాలి- నూరిముఖాన సర్వజ్ఞత్వం ప్రజ్ఞా, నామొహాన ఏమీ తెలియదే అనే ఇదీ—తాండవించితీరినై.

'ఇదాగోల' యిహనేమ్మగారీ— అన్నాను వొక్కటే మూలసూత్రం-ఎక్కడికిపో, వాళ్ల కంటె నీకు ముఖ్యులే లేరన్నట్లు వాళ్లగోలే నీ సమస్తం అన్నట్లూ నీవుండాలి.

'ఊఁ'

'ఊఁ కాదు. ఇదొక్కటిచాలు, నెగ్గుకు రావడానికి. ఇదే గోసాయిచిట్కా. పరమహంస ప్రక్రియ !

'పేకాటలో కూచుంటే-కుర్రకుంకలల్లే నామర్దా ఆటలాడవొద్దు. రాజాంగంగా పలానే ఆడు."

'డంకాపలానూ, కొంపాకలానూ' అన్నాను.

'కింజీర్ణం తృణమత్తి? మానమహతాం అగ్రేసరణేవరీ !'

నేను బిత్తరపోయాను.

ఐతే విను. నాచిన్నప్పుడు మాతాతయ్యగారి యింటికి వెళ్లాను. దీపావళినాడు మార్వాడీలు ధనలక్ష్మికి పూచ్చేసినట్లు తాతయ్య నిత్యం పేకమహాలక్ష్మికి పూచ్చేస్తాడు. పేకాటలోనిధి. పదిపదిపేనెకరాల కొండ్రా మదాంజాకీలకు ధూపదీపనైవేద్యంపెట్టేశాడు. చుట్టకణకణ లాడించి-ముక్కులు తీశాడో-సర్కస్‌లో కోడి రామ్మూర్తే సమజో.

'ఆఁ' అన్నాను. నేను రామ్మూర్తి సర్కస్ చూశివీడిశానా?

వోహోజుపొద్దున్నే తాతయ్య వాళ్లూ కట్టెలఆడితీలో పురాణంవేశారు. నేను తాతయ్య పక్కన కూచున్నాను. అట జంధ్యూ మారుతంగా సాగుతోంది. అంతా హేమా హేమీలే. నిక్కచ్చిగా ఆడేస్తున్నారు. అంతా నిత్యాగ్నిహోత్రులేమో ఆప్రదేశం అంతా సెగలూ పొగలూ వెళ్లకక్కుతోంది.

తాతయ్య చల్లగావో ట్రిక్కు చేశాడు. "ఏంచేశాడు ?"

నెమ్మదిగా మూడు ఆసులు తీసి వొళ్లోకి చేర్చాడు. ఇది ఎవ్వరూ గమనించలే, ఆ వుద్రేకంలో ఎవడికి వొళ్లు తెలుసు? ఎవడికివాడు, శ. ఆసుపట్టమే లేదనుకునివుంటారు.

'ఫ'

'ఫలేఫీలేదు, అబ్బాయ్, ఎక్కడైనా సరే—ఎవడిగొడవ వాడికొక్కటి, సమిష్టిగొడవ ఎవడికి పట్టిందోయ్—కళ్ళుర్లు తీసేసెయ్—' అన్నాడు సూరి, నుల్లీనేను అడ్డు రాకుండా తీసి అందుకున్నాడు. ఎవరైనా అంటే, వేడి ఎక్కించాలే గానీ-మధ్యలో ఆగటం అంటూలేదు.

'బాగా రెండురూపాయలదాకా ఆడారు. కాలిచారు. వోడారు. ఆకలీ, ఎండాకరకరలాడుతూన్నా లెక్కచెయ్యకుండా ఆడేస్తున్నారు.

యిళ్లనుంచి కబుర్లొస్తున్నై. పోతున్నై.

అందరి సమ్మతం మీదా చిట్టచివరి ఆటవేశారు. యిరవై రూపాయలదాకా మధ్యన డబ్బు పోగుపడింది. తాతయ్య నెమ్మదిగా తనచేతులో ముక్కలూ వొళ్లో ముక్కలూ మార్చేశాడు. ఆనవసరం ముక్కలు చాపకిందికి చేర్చాడు. బింకం మీదే వున్నాడు. మూడురాజులూ వొచ్చి, జేబు ఖాళీచేసుకున్నవో పుల్లయ్య తాతయ్య ముక్కలు తెరిపించాడు. ముద్దొస్తూ మూడు ఆసులు ! మూడురాజులు వొచ్చినాయన మొహం వేలాడేశాడు. తాతయ్య డబ్బు అంతా రొండివిచేర్చాడు. కొసరుఆట వేశారు.

"తేద్దామనుకుంటూ మళ్లీ ఆటఎందుకు?" అన్నాను. నావన్నీచవట ప్రశ్నలే. ఎందుకేమిటి నీబొంద? పురజనుల కోరికపై తిరిగి ఆడరూ. అది మర్యాద. చివరాటతాతయ్య కలపాలి. డబ్బువొచ్చిన సంతోషంలో చాపకింద ముక్కలు కలపడం మరిచాడు. లేక్కుంటేఅవి బయటపడినై, రామరావణాయుద్ధం అయింది.

ఇంటికొచ్చాక 'తాతయ్యా అన్యాయం చేశావుకదూ? అన్నాను. అన్నాడు సూరి

అన్యాయమేమిటో? ఎలిమెంటరీ ప్రిన్సిపుల్ ! అన్నాడు తాతయ్య !

సమఝూ ? అన్నాడు సూరి, హోరీ !

బహిష్టు ఏకారణముచేతనైనా సరే 4, 5 మాసములుగా నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలో గుణము కన్పించును. చెరుపుచేయదు. ఖరీదు రు 2/8. నంతాన నిరోధమునకు "పర్యతి" శాశ్వతము రు. 3-0-0. తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.

Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists:- Appah & Co., Esplanade, Madras.

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,

రాజమండ్రి.

పిఠాపురం యువరాజాగారి బంగాళాకు ఆనుకొనియున్న ట్రంకురోడుమీద 1944 జూన్ 9 మొదలు అఖండగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును. వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దివ్యమైన తరుణము. స్టాల్సుకు వెంటనే బుకింగు చేసికొనుడు. వివరములకు :—

ఎస్. నూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు.
నేషనల్ యిండస్ట్రియల్ యెక్జిబిషన్, రాజమండ్రి.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు:—మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు : 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

నర్సీ ఆఫీసు:-లిచెంబర్‌రోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్)

C.B.S. ANAEMIA CURE (REGD)

"నీవ్యాధికి (పాండువు, ఉబ్బు, గుండెదడ, రక్తహీనత, అజీర్ణము) యీ

సి. బీస్.

ఎనీమియాక్యూర్

తప్ప వేరు ఔషధము లేదని డాక్టరులందరూ చెప్పుచున్నారు."

S. BRAHMA.

DHANVANTARY OUSHADHALAYAM
COCANADA

జాంబక్‌నువాడి మీ కాలి సంకటములను పోగొట్టుకొనుడు

ప్రతిరాత్రి దానితో మర్దన చేయుడు

బాధకల్గించు పాదములకు, వాచిన చీలమండలకు జాంబక్‌తోసాటి వేరొకటిలేదు. అనదినము దీనితో చీలమండల క్రింద, అరికాళ్లకు, వ్రేళ్లనడుమ మర్దనచేయుడు. జాంబక్‌లోని పరిశుద్ధమైన మూలికా తైలములు చర్మములోనికి సులభముగా యిఁకి నొప్పిని మంటను త్వరలో తగ్గించును. కాయలను పోగొట్టును, పగుళ్లను మాన్పును తిర్గి సుఖమును పొందుడు.

ఏజంట్లు :—

మెసర్సు దాదా అండ్ కో.,
పి. టి., మదరాసు.

ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.

ZAM-BUK

జంతువులక్రొవ్వు కలియనిది.

మెకానిక్కుల నడగండి

చిన్న పనిముట్లు ఎంత బాగా తయారుచేస్తే, అంత ఎక్కువకాలం "పని" నిర్దుష్టంగా జరుగుతుంటుందని వాళ్లు చెప్పుతారు. అందుకనే మీ గిలెట్ బ్లేడు, బలమైన పక్కలుగల అంచులు, ఎక్కువ టెంపరుతో పదునుగానుండి మీకు చౌకగా సుఖమైన క్షౌరాన్ని చేకూరుస్తుంది. ఆ విధంగా కాలసిందే యిపుడు...

Gillette

గిలెట్ ఉక్కును ఆదాచేస్తుంది.

No. G-2

ధ్రా ఆయిల్ ఎక్సుపెల్లర్లు

END DRIVE EXPELLER

భాగములు.

చ్చుగా యిచ్చును.

పనితనము.

రంటే ఇవ్వబడును.

ANDHRA OIL EXPELLER

ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను వుపయోగించనటువంటి స్పెషల్ వరం డ్రైవు అమర్చబడి నందున చులకనగా నడవడమే కాకుండా పవరు చాలా తక్కువగా తీసుకొని హెచ్చుపని యిచ్చును. బిబిల్ బిల్సు అవుసరము లేదు.

వెల్లర్సు బెజవాడ స్టాకునుంచి వెంటనే డెలివరి యివ్వబడును.

తయారు : డైమండు మెషినరీ మాన్యుఫ్యాక్చరింగు వర్క్సు, బెజవాడ.

అమ్మకపుదారులు : ఆంధ్రా యింజనీరింగు కంపెనీ, బెజవాడ.

ప్రొప్రయిటరు:—సి. వి. రెడ్డి, బి. ఏ.